ఖుర్‌ఆన్, మన ప్రవక్త, వారి అనుచరులు మరియు మన మహాత్ముల విజ్ఞాన వాహకం

మాస పత్రిక

పైగామ్ ఎ హిదాయత్

(దైవసందేశం)

VOLUME 1 ISSUE 10 OCTOBER 2013

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

పర్యవేక్షకులు

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్

నాజిమ్, ఇదారా అప్రఫుల్ ఉలూమ్

చందా వివరాలు

సంచిక వెల - రూ 20/- సంవత్సర చందా - రూ 200/-

నేను, ముహమ్మద్ అబ్దుల్ ఖవీ, ప్రింట్ లైన్ ప్రింటర్స్ నుండి ఈ పత్రికను ముద్రించి ఇదారా అప్రఫుల్ ఉలూమ్ ట్రస్ట్, హైదరాబాదు తరుపున ప్రవేశ పెడుతున్నాను.

Published at:17-1-391/M/13, Khaja Bagh Colony, Saidabad, Hyderabad - 59. Phone: 040-24070681 Fax: 040-24071131: 7702234385

www.idara.info E-mail: paigamehidayath@yahoo.com

విషయ సూచిక

1.	అల్లాహ్ యొక్క ప్రవచనాలు	ముఫ్తీ తకీ ఉస్మానీ సాహబ్	3
2.	దర్సె ఖుర్ఆన్	ముఫ్తీ తకీ ఉస్మానీ సాహబ్	7
3.	ఖుర్బానీ	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	10
4.	ఇస్లామీ చరిత్ర-4		18
5.	ఇస్లామీ చరిత్ర-5		18
6.	ఇస్లామీ చరిత్ర-6		19
7.	గునాహ్-1	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	20
8.	జహబీ గారి కథలు		24
9.	అకాయిదె ఇస్లాం (ఉర్దూలో)		25
10.	మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి జీవిత చరిత్ర	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	29
11.	అకాయిదె ఇస్లాం (తెలుగులో)		30
12.	జికిరె హబీబ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	33
13.	ఔరతేc ...	ముఫ్తీ ఎహ్మద్ అలీ కాస్మీ	37

ఉత్తర ప్రత్యుత్తరాల కొరకు చిరునామా

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్, 17-1-391/2k/11, ఖాజా బాగ్ కాలనీ, సయీదాబాదు,

హైదరాబాదు - 500059. ఫోను నం. 7702234385

అల్లాహ్ యొక్క ప్రవచనాలు

ముఫ్తీ ముహమ్మద్ తకీ ఉస్మానీ సాహబ్

సూరతుల్ ఇన్‌షిక్వాక్

ఈ సూరత్ మక్కీ అంటే మక్కాలో అవతరించింది.

ఈ సూరత్‌లో 25 ఆయత్‌లు మరియు ఒక రుకూ ఉన్నాయి.

బిస్ మిల్లాహిర్ రెహ్‌మాన్ నిర్రహీమ్

అల్లాహ్ పేరుతో మొదలు పెడుతున్నాను ఎవరైతే కరుణించేవాడో, అమితమైన కరుణా స్వభావం కలవాడో

1. వ ఇజన్ సమాఉన్ షక్కత్, ఎప్పుడైతే ఆకాశం చిరిగి పడిపోతుందో,**%**

% ఇంతకు ముందు వివరించిన సూరత్‌లలాగే, ఈ సూరత్‌లో కూడా కయామత్‌లో జరిగేటివంటి సంఘటనల గురించి వివరించబడినవి. అరబీలో చిరిగి పడిపోవడాన్ని 'ఇన్‌షికాక్' అంటారు. అందువల్లే ఈ సూరత్ యొక్క పేరు సూరతుల్ ఇన్‌షికాక్ అని పేర్కొనబడినది.

2. వ అజినత్ లి రొబ్బిహా వ హుక్కత్ మరియు, అది (ఆకాశం) తన ప్రభువు యొక్క ఆజ్ఞను వింటుంది, మరియు అలా చేయడం దాని పై విధి.

3. వ ఇజల్ అర్‌జు ముద్దత్ మరియు, ఎప్పుడైతే భూమి సాగదీయ బడుతుందో

% హదీసు నివేదికలలో వివరించిన దానిబట్టీ ఏమర్థమౌతుందంటే, ప్రళయదినాన భూమిని సాగదీసి ప్రస్తుతమున్న సైజుకంటే పెద్దదిగా చేయబడుతుంది. అలా చేయడం వల్లే, ఇక పై పుట్టేవారు మరియు ఇప్పటి వరకు పుట్టి ఉన్న వారందరూ, ప్రళయ దినాన దాని పై సరిపోతారు.

4. వ అల్ కత్ మా ఫీహా వ తఖల్లత్ మరియు అది (భూమి) దానిలో ఉన్నవాటిని అన్నింటినీ బయటకు పారవేస్తుంది మరియు ఖాళీ అయిపోతుంది.

% పైన పేర్కొన్న ఆయత్ యొక్క అర్థమేమిటంటే, సమాధులలో సమాధి చేయబడిన వారందరినీ బయటకు విసిరి వేయడం జరుగుతుంది. ఇంతే కాక ఈ ఆయత్ యొక్క అర్థం ఇలా కూడా అనుకోవచ్చు. భూమిలో ఇతర పదార్థాలన్నిటినీ కూడా బయటకు విసిరి వేయడం జరుగుతుంది.

5. వ అజినత్ లి రొబ్బిహా వ హుక్కత్ మరియు, అది (భూమి) తన ప్రభువు యొక్క

	ఆజ్ఞను వింటుంది, మరియు అలా చేయడం దాని పై విధి. (ఆ సమయంలో మనిషికి తన ఫలితం ముందే అర్థమయిపోతుంది).
6. యా అయ్యుహల్ ఇన్సాను ఇన్నక కాదిహున్ ఇలా రొబ్బిక కద్హన్ ఫ ములాక్వీహ్	ఓ మానవుడా! నీవు నీ ప్రభువును కలిసే వరకు ఏదో ఒకటి చేస్తూ కష్టపడుతూనే ఉంటావు. చివరకు ఆ ప్రభువును కలుస్తావు.

% మనిషి, తన జీవితం అంతా ఏదో ఒకటి ప్రయత్నిస్తూ గడుపుతాడు. పుణ్యాత్ములు, అల్లాహ్ నియమ నిబంధనల ప్రకారం తమ తమ జీవితాలను గడుపుతారు. మరియు ఇహలోక వాంఛలనే ప్రేమించేవారు, జీవితాంతం ఇహలోకపు సుఖ సణతోషాలు మరియు ఇహ లోకపు లాభాల కోసమే ఈ లోకంలో కష్టపడతారు. చివరకు ఏమి జరుగుతుందంటే, మానవులందరూ తమ తమ ప్రయత్నాలు చేస్తూనే అల్లాహ్ తఆలా వద్దకు చేరుతారు.

7. ఫ అమ్మా మన్ ఊతియ కితాబహూ బియమీనిహీ,	ఆ తరువాత, ఎవరికైతే తమ తమ కార్యాల రికార్డ్ (నామ ఎ ఆమాల్) కుడి చేతిలో ఇవ్వబడుతుందో,
8. ఫ సౌఫ యుహాసబు హిసాబయ్ c యసీరా,	అతనితో హిసాబ్ సులభంగా తీసుకొనబడుతుంది
9. వ యన్ c కొలిబు ఇలా అహ్లిహీ మస్రూరా,	మరియు అతను తనవారి వద్దకు సంతోషంగా తిరిగి వస్తాడు. %

% సూరతుల్ అల్హాక్కలో ఇలా చెప్పబడి ఉంది. పాపాత్ములకు తమ తమ నామె ఆమాల్ ఎడం చేతిలో ఇవ్వబడుతుంది. ఈ ఆయత్ నుండి ఏమి అర్థమౌతుందంటే ఎడం చేతిలో అది కూడా వెనుక నుండి ఇవ్వబడుతుంది.

10. వ అమ్మా మన్ ఊతియ కితాబహూ వరా అ జొహ్రిహ్,	కానీ, ఎవరికైతే తన నామె ఆమాల్ వెనుక నుండి ఇవ్వబడుతుందో,
11. ఫ సౌఫ యద్ఊ సుబూరా	అతడు చావు కోసం అరుస్తాడు,
12. వ అస్లా సయీరా	మరియు అగ్నిలోనికి ప్రవేశిస్తాడు.
13. ఇన్నహూ కాన ఫీ అహ్లిహీ మస్-రూరా	ఒకప్పుడు, అతడు తన వారి మధ్య సంతోషంగా ఉండేవాడు
14. ఇన్నహూ జొన్న అలైన్ c యహూర్	అతడు, అల్లాహ్ వద్దకు తిరిగి వెళ్ళేది లేదు, అని అనుకునేవాడు
15. బలా ఇన్న రొబ్బహూ కాన బిహీ బసీరా	అలా ఎందుకు కాదు! అతడి ప్రభువు అతడిని చూస్తూనే (గమనిస్తూనే) ఉన్నాడు.

16. ఫలా ఉక్సిము బిష్ షపక్ ఇప్పుడు నేను సంధ్యా సమయంలోని ఆకాశం పై ప్రమాణం చేసి చెబుతున్నాను,

17. వల్ లైలి వమా వసక్ మరియు రాత్రి పై మరియు అందులో ఉండే వాటి పై, %

% అంటే రాత్రి తన చీకటిలో వేటినైతే దాచి వేస్తుందో. ఇక్కడ ఆకాశం, రాత్రి మరియు చందమామ పై ప్రమాణం చేయడం జరుగింది. ఇవన్నీ కూడా అల్లాహ్ యొక్క ఆజ్ఞ ప్రకారంగా తమ తమ స్థితి గతులను మారుస్తూ ఉంటాయి. వీటి ప్రమాణం చేసి, మానవుడు కూడా ఒక స్థితి నుండి మరొక స్థితికి నిరంతరం ప్రయాణిస్తూ ఉంటాడన్న విషయం చెప్పబడింది. అలా ప్రయాణిస్తూ ప్రయాణిస్తూ చివరకు అల్లాహ్ వద్దకు చేరుతాడు.

18. వల్ కమరి ఇజత్ తసక్ మరియు పూర్ణ చంద్రుని పై,

19. ల తర్ కబున్న తబకన్ అనc తబక్ కచ్చితంగా, మీరు ఒక స్థితి నుండి మరొక స్థితికి ఎక్కుతూ వెళ్ళవలసి ఉంటుంది. %

% మనిషి తన జీవితంలో ఎన్నో సంధర్భాల గూండా ప్రయాణిస్తూ ఉంటాడు. బాల్యం, యవ్వనం, మధ్యస్తం మరియు చివరకు ముసలితనం. అలాగే తన ఆలోచనలలో కూడా నిరంతరంగా ఆలోచనలలో కూడా మార్పు వస్తూనే ఉంటుంది. ఈ భావాలన్నీ ఈ ఆయత్ యొక్క అర్థాలుగా అనుకోవచ్చు.

20. ఫమా లహుమ్ లా యుత్మినూన్ ఇప్పుడు కూడా వీరికి ఏమైంది? వీరు విశ్వాసం తీసుకురావట్లేదు!

21. వ ఇజా కురిఅ అలైహిముల్ ఖుర్అను లా యస్జుదూన్ మరియు వారి ముందు ఖుర్ఆన్ చదివి వినిపించినా వారు సాష్టాంగ నమస్కారం చేయరు?

% ఈ ఆయత్‌ను సజ్దా ఆయత్ అంటారు. అంటే, ఈ ఆయత్‌ను అరబీలో ఉచ్చరించినవారు మరియు దానిని విన్నవారు, సజ్దా చేయడం, వారి పై విధి (వాజిబ్) చేయడమైనది. (తప్పని సరిగా సజ్దా చేయాలి)

22. బలిల్ లజీన కఫరూ యుకజ్జిబూన్ అంతేకాక, ఈ అవిశ్వాసులు, వాస్తవాన్ని అసత్యమంటారు!

23. వల్లాహు అత్లము బిమా యూఊన్ మరియు వీరు కూడబెట్టేదంతా, అల్లాహ్‌కు బాగా తెలుసు %

% అంటే ఈ ఆయత్ యొక్క ఒక అర్థం ఏమిటంటే, వీరు కూడ బెట్టే పుణ్య పాపాల గురించి అల్లాహ్ కు తెలుసు అని. మరియు ఇంకో అర్థం ఇలా కూడా కావచ్చు, వీరు తమ మనసులలో కూడబెట్టే ఆలోచనలన్ని అల్లాహ్‌కు తెలుసు అని.

24. ఫ బష్షిర్ హుమ్ బి అజాబిన్ అలీమ్	వీరికింక ఇప్పుడు వ్యర్థ భరితమైన శిక్షల యొక్క శుభాకాంక్షలు తెలియ చేయి.
25. ఇల్లల్లజీన ఆమనూ వ అమిలుస్ సాలిహాతి లహుమ్ అజ్‌రున్ గైరు మమ్‌నూన్	అయితే, ఎవరైతే విశ్వాసం తీసుకువచ్చారో, మరియు వారు పుణ్య కార్యాలు చేసి ఉన్నారో, వారికి ఎటువంటి పుణ్యాలు లభిస్తాయంటే–ఎన్నటికీ తరిగిపోనివి (లభిస్తాయి)

Contd from Pg.No: 32

5. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్, మొత్తం ప్రవక్తలందరిలోకెల్లా అల్లాహ్ తఆలా యొక్క మహోన్నతమైన మరియు ఆఖరి ప్రవక్త.

6. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ప్రవక్తలు మరియు రసూల్‌లందరి నాయకుడు.

7. అల్లాహ్ తఆలా యొక్క ప్రియమైన ప్రవక్త.

8. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు కమాయత్ వరకు వచ్చే మానవులు మరియు జిన్నాత్‌లందరి వైపునకు ప్రవక్త చేసి పంపబడ్డారు.

9. అల్లాహ్ తఆలా తరువాత వారి సృష్టి మొత్తంలో అత్యంత ఉన్నతమైన స్థానం కలవారు.

10. అల్లాహ్ తఆలా వీరిని మెలుకవగా ఉండగానే శరీరం మరియు ఆత్మలతో పాటుగా ఒకే రాత్రిలో మక్కా ముకర్రమా నుండి బైతుల్ ముకద్దస్ వరకు, అక్కడ నుండి ఏడు ఆకాశాల పైకి మరియు అల్లాహ్ ఎక్కడి వరకైతే తీసుకువెళ్ళాననుకున్నారో అక్కడి వరకు తీసుకువెళ్ళారు. మరియు స్వర్గం, నరకం మరియు తన సృష్టిలోని వాటిని చూపించారు. దీనినే మేరాజ్ అంటారు.

11. అల్లాహ్ తఆలా ఇంతే కాక మరిన్ని వారి చేత మరియు వారి ద్వారా చేయించారు. వీటినే మోజెజా అంటారు. ప్రవక్త గారి అతి పెద్ద మోజెజా అల్–ఖుర్‌ఆన్.

12. కయామత్ రోజున వీరికి తమ ఉమ్మత్ యొక్క దాహాన్ని తీర్చడం కొరకు కౌసర్ అనే కొలను ఇచ్చారు.

13. వీరికి తన ఉమ్మత్ యొక్క సిఫారసును చేసే ఉన్నతమైన స్థానం కల్పించబడినది.

14. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహహి వసల్లమ్ గారిని విశ్వసించాలని మరియు వారికి సహాపడాలని, వీరికంటే ముందు వచ్చిన ప్రవక్తలు మరియు రసూల్‌లతో ప్రమాణం చేయించుకోబడినది.

15. వారు ఇచ్చిన ఉపదేశాలను తప్పక పాటించడం మన పై విధి చేయబడినది.

16. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి తరువాత కయామత్ వరకు ఎటువంటి నబి మరియు రసూల్ రారు. ఎవరైనా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి తరువాత తాను ప్రవక్తనని ప్రకటించినచో, ఖచ్చితంగా వాడు అబద్ధం చెబుతున్నాడు మరియు మోసగిస్తున్నాడు.

దర్సె ఖుర్‌ఆన్

ముఫ్తీ ముహమ్మద్ తకీ ఉస్మానీ సాహబ్

సూరతుల్ ఇన్‌షిఖాక్

యె సూరత్ మక్కీ హై ఔర్ ఉస్ మెఁ 25 ఆయతేఁ హై.

బిస్ మిల్లాహిర్ రెహ్‌మాన్ నిర్రహీమ్

షురూ అల్లాహ్ కె నామ్ సె జొ సబ్ పర్ మెహెర్‌బాన్ హై, బహుత్ మెహెర్‌బాన్ హై

1. వ ఇజన్ సమాఉన్ షక్ఖ్‌త్, జబ్ ఆస్మాన్ ఫట్ పడేగా **%**

% పిఛిలీ సూరతోఁ కీ తరహ్ ఇస్ సూరత్ మెఁ భీ కయామత్ కె హాలాత్ బయాన్ ఫర్మాయే గయె హైఁ. అరబీ మెఁ ఫట్ పడ్‌నెకొ ఇన్‌షిఖాక్ కెహెతెఁ హైఁ. ఇసీ లియె ఇస్ సూరత్ కా నామ్ ఇన్‌షిఖాక్ హై

2. వ అజినత్ లి రొబ్బిహా వ హుక్కత్ ఔర్ వొ అప్నె పర్‌వర్ దిగార్ కా హుకుమ్ సున్ కర్ మాన్ లేగా ఔర్ ఉస్ పర్ లాజిమ్ హై కె యహీ కరేఁ

3. వ ఇజల్ అర్‌జు ముద్దత్ ఔర్ జబ్ జమీన్ కొ ఖీచ్ దియా జాయేగా

% రివాయత్ సె ఉస్ కీ తఫ్‌సీల్ యె మాలూమ్ హొతీ హై కె కయామత్ మెఁ జమీన్ కొ రబ్బర్ కీ తరహ్ ఖీంచ్ కర్ మౌజూదా సైజ్ సె బడా కర్‌దియా జాయేగా. తాకె ఉస్ మెఁ తమామ్ అగలె పఛ్‌లె లోగ్ సమా సకె.

4. వ అల్ కత్ మా ఫీహా వ తఖల్లత్ ఔర్ ఉస్ కె అందర్ జొ కుఛ్ హై వొ ఉసె బాహర్ ఫేఁక్ దేగీ ఔర్ ఖాలీ హొ జాయేగీ

% ఇస్ సె మురాద్ వొ ముర్దె హైఁ జొ కబరోఁ మెఁ మద్‌ఫూన్ హై కె ఉన్ కొ కబరోఁ సె బాహర్ నికాల్ దియా జాయేగా. అల్బత్తా ఆయత్ కె అల్ఫాజ్ ఆమ్ హై. ఇస్లియె యె మత్లబ్ భీ ముంకిన్ హై కె జమీన్ కె అందర్ జొ ఔర్ చీజేఁ మసలన్ మాదనియాత్ వగైరా హై ఉన్హేఁ భీ బాహర్ నికాల్ దియా జాయేగా

5. వ అజినత్ లి రొబ్బిహా వ హుక్కత్ ఔర్ వొ అప్నీ పర్‌వర్ దిగార్ కా హుకుమ్ సున్ కర్ మాన్ లేగీ, ఔర్ ఉస్ పర్ లాజిమ్ హై కె యహీ కరేఁ (ఇస్ వక్‌త్ ఇంసాన్ కొ అప్నా అంజామ్ మాలూమ్ ఓ జాయె గా)

6. యా అయ్యుహల్ ఇన్‌సాను ఇన్నక యె ఇంసాన్! తుమ్ అప్నె పర్‌వర్ దిగార్ కె

కాదిహున్ ఇలా రొబ్బిక కద్‌హన్ ఫ ములాక్వీహ్	పాస్ పహూఁచ్‌నె తక్ ముసల్ సిల్ కిసీ మెహెనత్ మెఁ లగా రహేగా యహాఁ తక్ కె ఉసె జా మిలె గా

% ఇంసాన్ కీ పూరీ జిందగీ కిసీ న కిసీ ఖోషిష్ మెఁ ఖర్చ్ హొతీ హైఁ. జొ నేక్ లోగ్ హైవొ అల్లాహ్ తఆలా కె ఎహ్‌కామ్ కె తామీల్ మెఁ మెహనత్ కర్తె హైఁ ఔర్ జొ దునియా పరస్త్ హైఁవొ సిర్ఫ్ దునియా కె ఫవాయిద్ హాసిల్ కర్నె కేలియె మెహెనత్ కర్తె రెహెతేఁ హైఁ యహాఁ తక్ కె హర్ ఇంసాన్ కా ఆఖరీ అంజామ్ యె హొతా హై కె వొ మెహెనత్ కర్తా కర్తా అల్లాహ్ కె పాస్ పహూఁచ్ జాతా హై.

7. ఫ అమ్మా మన్ ఊతియ కితాబహూ బియమీనిహీ,	ఫిర్ జిస్ షక్స్ కొ ఉస్ కా ఆమాల్ నామా ఉస్ కె దాయెఁ హాథ్ మెఁ దియా జాయేగా
8. ఫ సొఫ యుహ్‌సబు హిసాబయ్ఁ యసీరా,	ఉస్ సె తొ ఆసాన్ హిసాబ్ లియా జాయేగా
9. వ యన్ఁ కొలిబు ఇలా అహ్‌లిహీ మస్‌రూరా,	ఔర్ వొ అప్నె ఘర్ వాలోఁ కె పాస్ ఖుషీ మనాతా హువా వాపస్ ఆయేగా
10. వ అమ్మా మన్ ఊతియ కితాబహూ వరా అ జొహ్‌రిహ్,	లేకిన్ ఉస్ షక్స్ జిస్ కొ ఉస్ కా ఆమాల్ నామా ఉస్ కె పుష్ఠ కె పీఛే దియా జాయేగా

% సూరహ్ అల్‌హాక్క (25వ ఆయత్) మెఁ ఫర్మాయా గయా హై కె బురె లోగోఁ కొ ఉన్ కా ఆమాల్ నామా బాయేఁ హాథ్ మెఁ దియా జాయేగా. ఇస్ ఆయత్ సె మాలూమ్ హొతా హై కె బాయేఁ హాథ్ మెఁ భీ పీఛే కీ తరఫ్ సె దియా జాయేగా.

11. ఫ సొఫ యద్‌ఊ సుబూరా	వొ మౌత్ కొ పుకారేగా
12. వ అస్‌లా సయ్యూరా	ఔర్ భడక్‌తీ హువీ ఆగ్ మెఁ దాఖిల్ హొగా
13. ఇన్నహూ కాన ఫీ అహ్‌లిహీ మస్‌రూరా	పెహొలె వొ అప్నె ఘర్ వాలోఁ కె దర్మియాన్ బహుత్ ఖుష్ రెహెతా థా
14. ఇన్నహూ జొన్న అలైన్ఁ యహూర్	ఉస్ నెఁ యె సమజ్ రఖా థా కె వొ కభీ పలట్ కర్ (అల్లాహ్ కె సామ్నె) నహీఁ జాయేగా
15. బలా ఇన్న రొబ్బహూ కాన బిహీ బసీరా	భలా క్యూఁ నహీఁ! ఉస్ కా పర్‌వర్ దిగార్ ఉసె యకీనీ తౌర్ పర్ దేఖ్ రహా థా
16. ఫలా ఉక్‌సిము బిష్ షఫక్	అబ్ మెఁ కసమ్ ఖాతా హూఁ షఫక్ కీ
17. వల్ లైలి వమా వసక్	ఔర్ రాత్ కీ ఔర్ ఉన్ తమామ్ చీజోఁ కీ జిన్హొ

వొ సమేట్ లేఁ %

% యానీ జిన్ చీజోఁ కొ రాత్ అప్నె అంధేరే మెఁ ఛుపాలే. యహాఁ షఫక్, రాత్ ఔర్ చాంద్ కి ఖసమ్ ఖాయీ గయీ హై. యె సారీ చీజేఁ అల్లాహ్ తఆలా కీ హుకుమ్ కె ముతాబిక్ ఏక్ హాలత్ సె దూస్రీ హాలత్ మెఁ తబ్దీల్ హొతే రెహొతేఁ హైఁ. ఇన్ కీ ఖసమ్ ఖా కర్ యె ఫర్మాయా గయా హై కె ఇంసాన్ భీ ఏక్ మంజిల్ సె దూస్రీ మంజిల్ తక్ సఫర్ కర్తా రెహొగా యహాఁ తక్ కె అల్లాహ్ తఆలా సె జా మిలే గా.

18. వల్ కమరి ఇజత్ తసక్ ఔర్ చాంద్ కీ జబ్ వొ భర్ కర్ పూరా హొజాయె

19. ల తర్ కబున్న తబకన్ అనఁ తబక్ కె తుమ్ సబ్ ఏక్ మంజిల్ సె దూసిరీ మంజిల్ కీ తరఫ్ చెడ్తే జావోగె %

% ఇంసాన్ అప్నీ జిందగీ మెఁ ముఖ్తలిఫ్ మర్హలోఁ సె గుజర్ తా హై. బచ్పన్, జవానీ, అధేడ్ ఉమర్ ఔర్ ఫిర్ బుఢాపా. నీజ్ ఉస్ కె సోచ్ మెఁ భీ ముసల్సిల్ తబ్దీలియాఁ ఆతీ రెహొతీఁ హైఁ. యె సారె మరాహిల్ ఇస్ ఆయత్ కె మఫ్హూమ్ మెఁ దాఖిల్ హైఁ.

20. ఫమా లహుమ్ లా యుత్మినూన్ ఫిర్ ఉన్ లోగోఁ కొ క్యా హొగయా హై కె వొ ఈమాన్ నహీఁ లాతే

21. వ ఇజా కురిఅ అలైహిముల్ ఖుర్ఆను లా యస్జుదూన్ ఔర్ జబ్ ఉన్ కె సామ్నె ఖురాన్ పఢా జాతా హై తొ వొ సజ్దా నహీఁ కర్తే

% యె సజ్దె కీ ఆయత్ హై. యానీ ఇస్ ఆయత్ కొ జబ్ అరబీ మెఁ తిలావత్ కియా జాయె తొ పఢ్నె ఔర్ సున్నె వాలే పర్ సజ్దయె తిలావత్ వాజిబ్ హొ జాతా హై

22. బలిల్ లజీన కఫరూ యుకజ్జిబూన్ బల్కె యె కాఫిర్ లోగ్ హక్ కొ ఝుట్లాతె హైఁ

23. వల్లాహు అత్లము బిమా యూఊన్ ఔర్ జొ కుఛ్ యె జమా కర్ రహేఁ హైఁ అల్లాహ్ కొ ఖూబ్ మాలూమ్ హై

% ఇస్ కా ఏక్ మత్లబ్ తొ యె హై కె వొ అప్నె ఆమాల్ కా జొ జఖీరా కర్ రహేఁ హైఁ అల్లాహ్ తఆలా ఇస్ కొ ఖూబ్ జాన్తే హైఁ. ఔర్ దూసరా మత్లబ్ యె భీ హొ సక్తా హై కె ఉన్హోఁ నె అప్నె దిలో మెఁ జొ బాతేఁ ఛుపా రఖీ హైఁ అల్లాహ్ తాలా ఉన్ సె ఖూబ్ వాకిఫ్ హై.

24. ఫ బష్షిర్ హుమ్ బి అజాబిన్ అలీమ్ అబ్ తుమ్ ఉన్హేఁ ఏక్ దరద్నాక్ అజాబ్ కె ఖుష్ ఖబరీ సునాదో

25. ఇల్లల్లజీన ఆమనూ వ అమిలుస్ సాలిహాతి లహుమ్ అజ్రున్ గైరు మమ్నూన్ అల్బత్తా జొ లోగ్ ఈమాన్ లే ఆయేఁ హైఁ ఔర్ ఉన్హోఁ నె నేక్ ఆమాల్ కియె హైఁ ఉన్కొ ఐసా సవాబ్ మిలెగా జొ కభీ ఖతమ్ నహీఁ హొగా

ఖుర్బానీ

ఇమామ్ షమ్షుసుద్దీన్ ముహమ్మద్ అజ్ జహబీ (రెహ్)

ఖుర్బానీ–నిర్వచనం–పుణ్యాలు

ఇస్లాం మనపై విధించిన విధులలో ముఖ్యమైన ఒక విధి ఖుర్బానీ. ఖుర్బానీ చేయడం అంటే అల్లాహ్‌ను ప్రార్థించే ఒక విధానాన్ని ఆచరించడం అన్న మాట. ప్రపంచంలోని ప్రతీ ముస్లిం కొరకు, అది నిన్నైనా కానివ్వండీ లేదా ఈ రోజు కానివ్వండి లేక రాబోయే రోజులలో కానివ్వండి, ఖుర్బానీ ఇస్లాం యొక్క అతి ముఖ్యమైన చిహ్నాలలో ఒకటిగా నిలిచింది మరియు నిలుస్తుంది. అందుకే ప్రపంచంలో ఎక్కడ చూసినా, అల్లాహ్‌ను మరియు వారు సమ్మతించిన మతాన్ని పాటించేవారు, ఉత్సాహంగా మరియు చిత్తశుద్ధితో ఈ విధిని అమలు చేస్తూ ఉంటారు. ఈ విధిని అమలు చేయడానికి చిన్న పెద్ద, పేద గొప్ప అన్న తారతమ్యాలు లేకుండా ఉన్నంతలో తమ తమ స్థోమతకు తగ్గట్టుగా అమలు చేస్తారు.

ఖుర్బానీ ఎందుకు చేస్తామో తెలుసా? జంతువును ఖుర్బాన్ ఎందుకు చేస్తామో తెలుసా?

అల్లాహ్ యొక్క మనోధైర్యం గల ప్రవక్త సయ్యిదునా హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ యొక్క విశ్వాసానికి గానూ మరియు సయ్యిదునా హజ్రత్ ఇస్మాయీల& అలైహిస్సలామ్ యొక్క సమ్మతి మరియు ఆజ్ఞను పాటించే వినయ విధేయతలకు గుర్తుగా జరుపుకుంటాము.
ఖుర్‌ఆన్‌లో ఇలా చెప్పబడిఉంది:

వ ఫదైనాహు బి జిబ్‌హిన్ అజీమ్ వ తరక్‌నా అలైహి ఫిల్ ఆఖిరీన్. సలామున్ ఆలా ఇబ్రాహీమ్.

అంటే, మేము ఒక పెద్ద జహీబాను (బలి పశువును), (ఇస్మాయీల్ అలైహిస్సలామ్ గారి) బదులుగా పంపాము, తరువాత వచ్చే వారి కోసం ఈ పద్ధతిని బాజీ ఉంచాము. ఇబ్రాహీమ్ పై శాంతి సౌఖ్యాలు ఉండుగాక.

ఒక హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి అనుచరులు (రజియల్లాహు అన్‌హుమ్) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని ఖుర్బానీ గురించి అడుగగా ఇలా సెలవిచ్చారు:

సున్నతు అబీకుమ్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్

అంటే, మీ తండ్రిగారైన హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారి సున్నత్ (అమలు చేసింది) మరియు వారి గుర్తుగా(ఈ అమలు చేస్తాము).

ఖుర్బానీ గురించి చాలా పుస్తకాలలో చెప్పబడి ఉంది. టూకీగా ఏమిటంటే,

హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారు ఒక సారి తన ఒకే గానొక్క కుమారుడైన హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలామ్ గారిని బలి ఇస్తున్నట్లు కల వచ్చింది. (హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలామ్ గారు హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారికి 86 ఏళ్ళ వయసులో జన్మించారు). ఇలా మూడు రోజులు అదే కలను చూడసాగారు. (ప్రవక్తలకు వచ్చే కలలు నిజ జీవితంలో జరుగుతాయి).

హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారు హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలామ్ గారిని పిలిచి, తన మనసులో ఉన్నదంతా చెప్పారు. ఇలా హజత్ర్ ఇస్మాయీల్ అలైహిస్సలామ్ గారి భావాలను మరియు విధేయతను తెలుసుకుందామని వారి ముందు ఈ విషయాన్ని ఉంచారు. ఆ తరువాత హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారు హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలామ్ గారిని ఇలా అడిగారు:

ఫన్ జుర్ మాజా తరా

ఇస్మాయీల్! చెప్పు. నీ ఉద్దేశ్యం ఏమిటి?

హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలామ్ గారు ఇదంతా అల్లాహ్ యొక్క లీల అని గమనించి, తన యొక్క సమ్మతిని తెలియజేస్తూ, ఎవరూ ఎన్నటికీ ఉదాహరణగా కూడా ఇవ్వలేని విధంగా, ఇలా జవాబిచ్చారు:

'నాన్నగారండి! మీకు ఇవ్వబడిన ఆజ్ఞను శిరసావహించండి. 'ఇన్షా అల్లాహ్' మీరు నన్ను ఓర్పువహించే వారిలాగా చూస్తారు'

చివరకు, హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారు హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలామ్ గారిని 'మినా' అనే ప్రదేశానికి తీసుకువెళ్ళారు. అక్కడ వారు, అల్లాహ్ తరపు నుండి, ఇవ్వబడిన ఆజ్ఞను పూర్తిచేయాలనుకున్నారు. హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారు బలి ఇవ్వడానికి తన కుమారుని పడుకోబెట్టారు మరియు కత్తిని వారి మెడ పై పెట్టి ఖుర్బానీ చేయసాగారు. కానీ, జరిగింది ఏమిటంటే, హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారు అలా చేయలేకపోయారు. అల్లాహ్, హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలామ్ గారి బదులుగా, స్వర్గం నుండి ఒక పౌష్టికమైన గొర్రెను పంపారు. హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలామ్ గారి బదులుగా దానిని బలి ఇవ్వడం జరిగింది.

అల్లాహ్, తాను పెట్టిన పరీక్షలో, హజ్రత్ ఇబ్రాహీమ్ మరియు హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలామ్ గారి విశ్వాసము మరియు వారి వధేయత ఎంతగా నచ్చాయంటే, వారి తరువాత వచ్చిన అన్ని ధర్మాలలో మరియు శాస్త్రాలలో, ఈ ఖుర్బానీని జోడించారు. ఇప్పుడు సమ్మతింపబడిన ముహమ్మదీయ ఇస్లామీ శాస్త్రంలో కూడా ఖుర్బానీని ముఖ్యమైన ప్రాధమిక విధిగా చేసి ప్రళయ దినాన వరకు, తన ప్రియమైన, సన్నిహితుడైన బానిస హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారి

చేష్టలకు (సున్నత్‌నకు) అమరత్వం ప్రసాదించి ఉన్నారు.
అదే విషయాన్ని ప్రస్తావిస్తూ:

కద్ సదక్‌తర్ రుత్‌యా. ఇన్నా కజాలిక నజ్‌జిల్ ముత్‌మినీన్

ఓ ఇబ్రాహీమ్ (అలైహిస్సలామ్)! నువ్వు కలను నిజం చేసి చూపించావు. మేము నిజమైన మరియు స్వచ్ఛమైన వారికి ఇలాగే ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాము.

ఇందువలనే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఖుర్బానీ వల్ల లభించే పుణ్యాలనుయు మరియు దానితో కూడిన సద్గుణాలను చాలా ఎక్కువగా సెలవిచ్చారు.
ఉదాహరణకి,

1) ఖుర్బానీ రోజుల్లో, అల్లాహ్‌కు, ఖుర్బానీ కంటే వేరే ఏ పని ఇంతగా ఇష్టపడరు. అంటే ఇతర పనులకంటే ఖుర్బానీని అమలు చేయడాన్నే ఇష్టపడతారు.

2) 'ఎవరికైతే ఖుర్బానీ చేసే శక్తి సామర్థ్యాలు ఉన్నా, ఖుర్బానీ చేయరో, వారు ఈద్ సమాజుకు రావద్దు' అని సెలవిచ్చారు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి అనుచరులు(అలైహిస్సలామ్) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని ఖుర్బానీ యొక్క సద్గుణాలను మరియు దాని వల్ల పరలోకంలో లభించే పుణ్యాలను అడగగా ఇలా సెలవిచ్చారు:

3) ఖుర్బానీ ఇవ్వబడే జంతువు శరీరానికి ఎన్ని వెంట్రుకులైతే ఉన్నాయో, ప్రతీ వెంట్రుకకు బదులుగా ఒక పుణ్యం(నేకీ) ఇవ్వబడుతుంది.

4) గొర్రె యొక్క బొచ్చు ఎక్కుగా ఉంటుంది కదా అని అడుగగా, ఆ ఉన్నిలో ఉన్న ప్రతీ వెంట్రుక బదులుగా ఒక పుణ్యం ఇవ్వబడుతుంది, అని సెలవిచ్చారు.

దీని ద్వారా మనకు అర్థమయ్యే విషయం ఏమిటంటే, ఖుర్బానీ వల్ల మనకు ఎనలేని పుణ్యాలు లభిస్తాయి. అంటే అర్థమయ్యేటట్లు చెప్పాలంటే, తక్కువ ఖర్చుతో ఎక్కువ సామాన్లు దొరికే క్లియరెన్స్ సేల్ లాగా అన్న మాట.

ఎవరివద్దనైతే డబ్బు ఖర్చు చేసి ఖుర్బానీ చేయగలరో, వారి పై ఖుర్బానీ విధి చేయబడినది. మరియు ఎవరి వద్దనైతే ఆ స్థోమత లేదో వారు కూడా ఎలాగో ఒక లాగా ఖుర్బానీ చేయడానికి ప్రయత్నించాలి. ఇన్ని పుణ్యాలు కూడగట్టుకోవడం, మరియు అల్లాహ్ యొక్క సాన్నిహిత్యం పొందే ఈ అవకాశాన్ని చేజారనివ్వకూడదు.

ఆలోచించిచూస్తే, మనందరమూ, మన మన మనస్సులను సంతోషపెట్టడానికి, ఇస్లాం మనకు బోధించని అనేక పనులు చేస్తూ ఉంటాము. ఉదాహరణకి, పెళ్ళిల్లలో, ఖత్‌నా చేసేటప్పుడు, ఎవరైనా చనిపోతే చేసే కార్యక్రమాలలో కొన్ని లక్షల రూపాయలు నీళ్ళలా ఖర్చు పెడుతూ ఉంటాము. అంతే కాక, ఈ లేనిపోని విషయాలకు వడ్డీతో కూడిన అప్పును కూడా చేస్తాము. (వడ్డీ మన ఇస్లామీ శాస్త్రములో నిషేదించబడి ఉన్నది). అదే, ఖుర్బానీ చేయట్లేదా అని ఎవరైనా

అడిగితే, డబ్బులు లేవని, ఇంట్లో పరిస్థితులు బాగా లేవని కుంటి సాకులు చెబుతూ ఉంటాము. ఇస్లాం మనకు నేర్పని మరియు నిషేదించిన వాటిని చేయడంలో వెనకాడని మనము, అల్లాహ్ యొక్క సాన్నిహిత్యం పొందడానికి ప్రయత్నించలేమా?

ఈ ఖుర్బానీ అంటే అల్లాహ్ అనుమతించిన జంతువులను, బిస్మిల్లాహి అల్లాహు అక్బర్ అని, ఖుర్బానీ చేసి వండుకుతిని పడుకోవడం కాదు. దీని నుండి మనము నేర్చుకోవలసినది చాలా వుంది. ఎలాగైతే మన తండ్రిగారైన హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారు తన మనసుకు అల్లాహ్ తరువాత ప్రీతిపాత్రుడైన తన కుమారుడు హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలామ్ గారిని అల్లాహ్ యొక్క ఆజ్ఞ మేరకు బలి ఇచ్చారో, అలాగే మనము కూడా ఈ ఖుర్బానీతో పాటుగా మన మనసులో ఉన్న కోరికలను బలి ఇచ్చి అల్లాహ్ యొక్క ఆజ్ఞ ప్రకారంగా మన జీవితాలను మలచుకోవాలి.

ఇకనైనా షైతాను పడగ నీడ నిద్రిసున్న గాఢ నిద్రను వదిలి, అల్లాహ్ యొక్క ఆజ్ఞను అనుసరించుదాము. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, మన జీవితాలలో పెన వేసుకున్న దురాచారాలను వదిలి, అల్లాహ్ మరియు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి మన మంచి కొరకు గీసిన గిరిని దాటకుండా, వారు సెలవిచ్చిన విధంగా అమలు చేద్దాము. అంతే కాక ఇస్లామ్‌నకు వ్యతిరేకంగా మనలో పాతుకు పోతున్న తప్పులను మరియు నేరాలను, ఏవైతే ఈ సంఘానికి కూడా మోయలేని భారంగా తయారయ్యాయో, వాటిని కూడా వదిలుదామని మరియు మన వయస్సుతో పాటుగా పెరుగుతున్న మన ఇస్లామీ నేరాలను కూడా ఈ సంధర్భంగా బలి ఇద్దామని అల్లాహ్‌తో వాగ్దానం చేద్దాము. అంతే కాక మిగిలి ఉన్న జీవితాన్ని ఖుర్‌ఆన్ మరియు హదీసుల అడుగు జాడల్లో నడిచే క్రమంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదిరించి వాటిని బలి ఇవ్వడానికి అల్లాహ్ ఇచ్చిన అవకాశాలను జారవిడవకూడదని నిశ్చయించుకుందా.

ఖుర్బానీ అంశాలు

1) ఇస్లాం ప్రకారం నిసాబ్ పూర్తయిన తెలివిగలవాడు (పిచ్చి వాడు కాదో), యుక్త వయస్సుకు వచ్చినవాడు, స్వతంత్రుడో మరియు ప్రయాణికుడు కాదో, వీరి పై ఖుర్బానీ విధి చేయబడినది.

2) 52.5 కాసుల వెండి లేక 7.5 కాసుల బంగారం లేక రెండిటిలో ఏదైనా ఒకటికి సమానమైన మొత్తం లేక ఈ మొత్తానికి సమమైన సామాను (రోజూవారీ వాడుకకు మరియు అప్పు కంటే ఎక్కువ ఉన్నాయో), ఇవన్నీ ఖుర్బానీ నిసాబ్ కిందకు వస్తాయి. (వీటిపై సంవత్సరం గడిచినా, గడవక పోయినా కూడా)

3) ఖుర్బానీ, ప్రతీ ఒక్కరికీ తన వరకే విధి చేయబడింది.

4) ఒంటె, దున్న, మేక, గొర్రె మరియు వాటి స్త్రీ లింగాలను ఖుర్బానీ చేయవచ్చు.

5) ఖుర్బానీ చేయడానికి ఒంటె 5 సంవత్సరాలు, దున్న 2 సంవత్సరాలు, మేక 1 సంవత్సరం వయస్సు పూర్తి చేయాల్సి ఉంటుంది. వీటి కంటే వయస్సులో చిన్న వాటిని బలి ఇవ్వకూడదు. ఒకవేళ 6 నెలల వయస్సు గల బలిష్టమైన గొర్రెను సంవత్సరం ఉన్న గొర్రెలలో వదిలి వేస్తే, అది కనుక వాటిలో కలిసిపోతే లేక వయస్సు యొక్క తేడా గుర్తించలేని పరిస్థుతులలో దానిని కూడా బలి ఇవ్వవచ్చు.

6) ఒంటె మరియు దున్నలలో 7 భాగాలను చేసి, అందులో ఏడుగురు కలవవచ్చు. అలా ఏడుగురు కనుక కలిస్తే, ఒక్కక్కరికీ ఏడవ భాగం తప్పనిసరిగా చేరాలి. అలా కాక ఏ ఒక్కరి కైనను ఒక్క భాగంలో ఏడవ భాగం తక్కువైననూ ఏ ఒక్కరి ఖుర్బానీ కూడా అవ్వదు.

7) మేక, గొర్రెలను ఒకరే ఖుర్బానీ ఇవ్వాలి. భాగాలు చేయరాదు.

8) బాటసారి లేక ప్రయాణికుని పై ఖుర్బానీ విధి చేయబడలేదు.

9) భాగస్వాములు ఒకేసారి మాంసాన్ని భాగించ దలచినా లేక ఒకేసారి వంట చేయదలచినా న్యాయ బద్ధమే.

10) ఏ జంతువులోనైనా, శరీర భాగంలోని మూడవ వంతు పాడైతే, ఆ జంతువు ఖుర్బానీకి పనికి రాదు.

11) విత్తులు కొట్టబడిన మేకలను గానీ లేక గొర్రెలను ఖుర్బానీ చేయవచ్చు. అంతే కాక అదే ఉత్తమము.

12) ఖుర్బానీ ఈద్ రోజు అంటే 10 జిల్ హజ్జ ఈద్ నమాజు తరువాత నుండి 12 జిల్ హజ్జ సూర్యాస్తమం వరకు చేయవచ్చు.

13) ఎవరైనా ఒకరు ఖుర్బానీ చేయడానికి ఒక జంతువుని కొన్న తరువాత కూడా ఖుర్బానీ చేయలేక పోతే, ఆ జంతువును తప్పని సరిగా సదఖా చేసేయాలి లేక ఆ జంతువు యొక్క విలువను సదఖా చేసేయాలి.

14) ఖుర్బానీ కొన్న తరువాత అది తప్పిపోయింది. తిరిగి రెండవ జంతువును కొనడం జరిగింది. రెండవ జంతువు కొన్న తరువాత మొదటిది దొరికింది. అప్పుడు, కొన్నతను పేదవాడైతే రెండు జంతువులను కూడా ఖుర్బానీ చేయాలి. అదే కొన్నతను ధనవంతుడైతే కనుక రెండిటిలో ఏదో ఒక దానిని ఖుర్బానీ చేస్తే సరిపోతుంది. (ఈ విషయం గురించి మీరు సరిగానే చదివారు. ఈ అంశం గురించి ఇలాగే చెప్పబడి ఉంది. డౌట్ తీరకపోతే ఓలమాలను అడిగి తెలుసుకోండి.

15) జంతువును కొన్న తరువాత దానిలో లోపం బయటపడితే లేక లోపం ఏర్పడితే, వేరొక జంతువును కొనాలి. అదే కొన్న వాడు పేదవాడైతే, దానిని ఖుర్బానీ చేస్తే సరిపోతుంది.

16) ఖుర్బానీ చేసిన తరువాత వచ్చిన మాంసాన్ని మూడు భాగాలుగా చేయాలి. ఒక భాగం వాడుకోవాలి, రెండవ భాగం పేదలకు పంచి పెట్టాలి మరియు మూడవ భాగం బంధువులకు పంచి పెట్టాలి. ఇదే అత్యుత్తమం. అలా కాక మొత్తం వాడుకున్నా లేక మొత్తం పంచి పెట్టినా ఏమీ కాదు.

17) ఖుర్బానీ యొక్క మాంసం ఇతరులకు (అవిశ్వాసులకు, ముస్లిమ్ కానివారికి కూడా) పంచవచ్చు.

18) జంతువుని ఎవరి పేరు మీద ఖుర్బానీ చేస్తున్నారో, వారే ఖుర్బానీ చేయడం ఉత్తమం(ఖుర్బానీ యొక్క పద్ధతి తెలిస్తేనే). అలా కాక పోతే కనీసం ఖుర్బానీ చేసేటప్పుడైనా అక్కడ ఉండాలి.

19) ఖుర్బానీ చేయాలనుకునే వారికోసం ఉత్తమం ఏమిటంటే, జిల్ హజ్జ ఒకటవ తారీఖు నుండి ఖుర్బానీ చేసే రోజు వరకు గోళ్ళు, జుట్టు వగైరా కత్తిరించకపోవడమే ఉత్తమం. ఖుర్బానీ చేసిన తరువాత వాటిని తీసివేయవచ్చు.

20) ఇతరులకు పుణ్యం దక్కాలిని, వారి పేరున కూడా ఖుర్బానీ చేయవచ్చు. ఆ ఖుర్బానీ యొక్క మాంసాన్ని ఇంతకు ముందు వివరించినట్లుగానే వాడాలి.

21) వేరొకరి వీలునామాను అనుసరించి వారి పేరున కనుక ఖుర్బానీ చేసినట్లు అయితే, విధిగా ఆ మొత్తం మాంసాన్ని సదఖా చేయాలి.

22) ఖుర్బానీ చేసిన జంతువు యొక్క చర్మాన్ని ఉపయోగించతలచితే ఉపయోగించుకోవచ్చు లేక దానిని పేదలకు, అనాధలకు ఇవ్వవచ్చు.

23) ఖుర్బానీ చేయగా వచ్చిన మాంసాన్ని లేక చర్మాన్ని, కసాయివానికి ఎట్టి పరిస్థుతులలోనూ వానికి వేతనంగా ఇవ్వకూడదు.

24) ఖుర్బానీ చేయగా మిగిలిన చర్మం తాలూకు వెల, మసీదు లేక మదరసా లేక వైద్యశాల మొదలైన వాటి కట్టడాలలో ఉపయోగించకూడదు. ఇలాగే ఎటువంటి మంచి పనులకు ఉపయోగించకూడదు. అర్హులైన పేదవారికి లేదా అర్హులైన అనాధలకు మాత్రమే ఇవ్వాలి మరియు వారే ఉపయోగించుకోవాలి మరియు వారికోసమే ఉపయోగించాలి.

25) అనుమతి ఇవ్వబడిన జంతువుల యొక్క శరీర భాగాలలోని క్రింద పేర్కొన్నవాటిని తినకూడదు. పారే నెత్తురు, జననేంద్రియాలు (వేటి వల్ల పిల్లలు పుడతారో), విత్తులు, మాంస గ్రంధి (గుదూద్), మూత్రాశయం (పిషాబ్ కీ థైలీ), పిత్తాశయం (పిత్తా), వెన్నెముక మధ్యలో ఉండే జిగురు (మూలుగు).

26) ఏ జంతువునైతే ఖుర్బానీ చేయదలిచారో దాని యొక్క పాలు పిండటం గానీ, వెంట్రుకలు (ఊని) తీయడం గానీ చేయకూడదు. ఎవరైనా అలా చేస్తే దాని వెల తప్పని సరిగా సదఖా చేయాలి.

27) ఖుర్బానీ చేసే ముందు కత్తిని మంచిగా సాన పెట్టాలి. మొండుగా ఉండకూడదు. అలా ఉంటే జంతువుకు ఎక్కువ నొప్పి కలుగుతుంది. అలా చేయడం, ఇస్లాంలో, అయిష్టమైన చర్యగా పేర్కొనబడినది.

28) ఒక జంతువు ముందు ఇంకొక జంతువును ఖుర్బానీ చేయ కూడదు. అలా చేయడం, ఇస్లాంలో, అయిష్టమైన చర్యగా పేర్కొనబడినది.

29) జంతువును ఖుర్బానీ చేసిన వెంటనే దాని చర్మం మరియు మాంసం తీయడానికి తొందర పడకూడదు. అలా చేయడం, ఇస్లాంలో, అయిష్టమైన చర్యగా పేర్కొనబడినది. జంతువు చల్లబడిన తరువాత గానీ దాని చర్మం తీయకూడదు.

30) జిల్ హిజ్జ మొదటి పది రోజులు చాలా పుణ్యమైనవి. జిల్ హిజ్జ ఒకటవ తేదీనుండి తొమ్మిదవ తేదీ వరకు ఎవరైనా ఉపవాసం ఉంటే కనుక చాలా పుణ్యం కూడ గట్టుకుంటారు.

31) అరఫాత్ దినం, అంటే 9 జిల్ హజ్జ రోజున, ఉపవాసం ఉండడం వలన చాలా పుణ్య లభిస్తుంది.

32) 9 జిల్ హజ్జ ఫజర్ నుండి 13 జిల్ హజ్జ అసర్ వరకు మగవారు, ప్రతీ నమాజు లో సలామ్ చదివిన తరువాత, బిగ్గరగా తక్‌బీరె తష్రీక్ ఒకసారి చదవడం విధి (వాజిబ్) చేయబడింది. అడవారు తమ తమ ఇళ్ళలో ప్రతీ నమాజు తరువాత దీనిని నెమ్మదిగా చదవాలి.

తక్‌బీరె తష్రీక్: అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, లా ఇలాహ ఇల్లల్లాహు, అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, వ లిల్లాహ్, హిల్ హమ్‌ద్.

33) ఈద్ రాత్రి అంటే ప్రొద్దున ఈద్ అయితే ఈ రోజు రాత్రి ప్రార్థనలు చేయడం కూడా పుణ్యాలను చేకురుస్తాయి. హదీసులో ఈ విధంగా చెప్పబడి ఉంది:

'ఆ రోజు అతని గుండె చావదు, ఏ రోజైతే అందరి గుండె చనిపోతుందో'

34) ఈద్ రోజు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ రెండు రకాత్‌ల నమాజు, ఆరు తక్‌బీరులు ఎక్కువ చేసి చదవడం మనపై విధి చేయడమైనది.

35) ఈద్ రోజు, ఈద్ నమాజుకు వెళ్ళేటప్పుడు మరియు నమాజు నుండి తిరిగి వచ్చేటప్పుడు, పక్క వానికి వినిపించేంతగా తక్బీరె తష్రీక్ చదవడం మంచిది.

36) అల్లాహ్ యొక్క గొప్పతనంతో జగమంతా మారు మ్రోగాలన్న సదుద్దేశ్యంతోనే ఈద్ నమాజుకు ఒక దారి నుంచి వెళితే, తిరిగి మరొక దారి గుండా రావాలని చెప్పబడింది.

37) రోజూ లేచే సమయానికంటే కొంచెం ముందుగానే లేవాలి. మిస్‌వాక్ చేయాలి. స్నానమాచరించాలి.

38) ఈద్ నమాజుకు వెళ్ళేటప్పుడు ఉన్నవాటిలో మంచి దుస్తులను వేసుకోవాలి. పరిమళ ధూపం లేక పరిమళాలను ఉపయోగించాలి.

39) ఖుర్బానీ చేసేవారు, ఈద్ రోజున ఖుర్బానీ యొక్క మాంసంతోనే భోజనం మొదలు చేయడం ఉత్తమం. ఈ రోజుల్లో సరిగా ఖుర్బానీ చేసే వారు దొరకడం కష్టం కనుక పైన చెప్పిన విధంగా చేయకపోయినా ఫరవాలేదు. చేతనైతే పైన పేర్కొన్నవిధంగా అమలు చేసి పుణ్యం కూడ గట్టుకోవడం ఉత్తమం.

ఖుర్బానీ చేసే ముందు చదవాల్సిన దుఆ

ఇన్నీ వజ్జహ్‌తు వజ్ హియ లిల్లజీ ఫతరొస్ సమావాతి వల్ అర్జ హనీఫా, వమా అన మినల& ముష్రికీన్, ఇన్న సొలాతీ వ నుసుకీ న మహ్‌యాయ వ మ మాతీ లిల్లాహి రొబ్బిల్ ఆలమీన్, లా షరీకలహూ వ బిజాలిక ఉమిర్‌తు వ అన మినల్ ముస్లిమీన్, అల్లాహుమ్మ మిన్ క వలక ఇక్కడ వరకు చదివిన తరువాత బిస్మిల్లాహి అల్లాహు అక్బర్ అని ఖుర్బానీ చేయండి. తరువాత ఈ దుఆ చదవండి: అల్లాహుమ్మ తకొబ్బల్ మిన్నీ, కమా తకబ్బల్‌త మిన్ ఖలీలిక ఇబ్రాహీమ వ హబీబిక ముహమ్మదిన్ అలైహిమా అస్సలాతు వస్సలాము.

నోట్: వేరొకరి తరుపున ఖుర్‌బానీ చేస్తుంటే, మిన్నీ ఉన్న చోట మిన్ తరువాత, ఎవరి పేరు మీద చేస్తున్నారో వారి పేరు చదవాలి.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు సూచించిన వైద్యం

హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా తల్బీనా చేసి తినపించమని చెప్పేవారు మరియు ఇలా చెప్పారు, 'నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు చెబుతుంటే విన్నాను, తల్బీనా అనారోగ్యంగా ఉన్నవారి మనసుకి ప్రశాంతత చేకూరుస్తుంది మరియు వారి బాధను దూరం చేస్తుంది'. (బుఖారీ 5689)

వివరణ: బార్లీ పొడిగా చేసి దానిని పాలలో ఉడికించిన తరువాత అందులో తియ్యదనం కోసం తేనె కలిపితే, అదే తల్బీనా.

సమస్త అనారోగ్యాల వైద్యం

ఒక సారి హజ్రత్ జిబ్రయీల్ అలైహిస్సలామ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వద్దకు వచ్చి ఇలా అడిగారు, 'ఓ ముహమ్మద్! మీకు భాదగా ఉందా?' ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు అవును అని సెలవిచ్చారు. అప్పుడు జిబ్రయీల్ (అలై) గారు ఈ దుఆ చదివారు, 'బిస్‌మిల్లాహి అర్‌క్తీక మిన్ కుల్లి షైఇన్ యూజీక మిన్ షర్రి కుల్లి నఫ్‌సిన్ వ ఐని హాసిదిన్ బిస్‌మిల్లాహి అర్‌క్తీక వల్లాహు యష్‌ఫీక) అనువాదం: అల్లాహ్ యొక్క నామంతో ఊడ్చేస్తాను, అన్నిటి నుండి ఏదైతే మీకు బాధ కలిగిస్తుందో, అది ఏదైనా సరే, జీవంతో కూడిన దాని చెడు నుండి కానివ్వండి లేక ఓర్వలేని చూపుల నుండి కానీ. అల్లాహ్ యొక్క నామంతో ఊడ్చేస్తాను. అల్లాహ్ మీకు స్వస్థత నివ్వుగాక. (తిర్మిజీ : 972)

ఇస్లామీ చరిత్ర–4

కాబీల్ ఔర్ హాబీల్

హజ్రత్ ఆదమ్ అలైహిస్సలామ్ గారికి ఇద్దరు కొడుకులు ఉండేవారు. వారు కాబీల్ మరియు హాబీల్. వారివురి మధ్య ఒక విషయమై గొడవ మొదలైంది. దీని కారణంగా కాబీల్, హాబీల్‌ను హత మార్చేసాడు. ఈ భూ ప్రపంచం మీద మొట్ట మొదటి మనిషి యొక్క చావు ఇదే. ఈ విషయం గురించి అప్పటి వరకు ఆదమ్ అలైహిస్సలామ్ గారికి అల్లాహ్ తరుపు ఎటువంటి ఆజ్ఞ ఇవ్వబడలేదు. అందువల్ల, హాబీల్ యొక్క శవాన్ని ఏమి చేయాలన్న విషయమై కాబీల్ చాలా కంగారు పడి పోయాడు.

అల్లాహ్ తఆలా ఒక కాకి ద్వారా ఎలా పూడ్చిపెట్టాలన్న విషయాన్ని తెలియజేసాడు. ఇది చూసి కాబీల్ ఇలా అనుకోసాగాడు, 'అరే! నేను ఇంతలా దిగజారి పోయానా. ఒక కాకిలా కూడా చేయలేకపోయా'.

ఆ తరువాత అతను తన తోడబుట్టిన వాని శరీరాన్ని పూడ్చి పెట్టాడు. అలా శవాలను పూడ్చి పెట్టే విధానం అమలులో రావడం జరిగింది.

మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు కాబీల్ గురించి ఇలా సెలవిచ్చారు, 'ఈ ప్రపంచంలో ఎక్కడైనా దారుణంగా ఎవరినైనే హత్య చేస్తే, ఆ తప్పు తాలూకు పాపల భాగం తప్పకుండా హజ్రత్ ఆదమ్ అలైహిస్సలామ్ గారి కుమారుడైన కాబీల్‌కు చెందుతుంది. ఎందుకంటే, కాబిల్, ఆ మొట్ట మొదటి వ్యక్తి ఎవరైతే దారుణంగా హత్య చేసాడో మరియు ఆ నేరం ఇప్పటి వరకూ కొనసాగుతూనే ఉంది'. (ముస్నదె ఎహ్మద్: 3623)

అందువల్లే, తరువాత వచ్చి చేసిన వారి తప్పుల వల్ల పాపల భాగం నుండి తనను తాను రక్షించుకోవడానికి, మానవుడు ఎటువంటి తప్పును చేయకూడదు మరియు మొదలుపెట్టకూడదు.

ఇస్లామీ చరిత్ర–5

హజ్రత్ షీశ్ అలైహిస్సలామ్

హజ్రత్ ఆదమ్ అలైహిస్సలామ్ గారి కుమారుడైన కాబీల్ నేరం చేసిన తరువాత, అలాహ్, వారికి హజ్రత్ షీస్ రూపంలో ఒక పుణ్యాత్ముడైన కుమారుడుని ప్రసాదించాడు. వారు హజ్రత్ ఆదమ్ ఆలైహిస్సలామ్ గారి ప్రవక్త తత్వానికి కూడా వారసులయ్యారు. హజ్రత్ ఆదమ్ అలైహిస్సలామ్ గారి తరువాత పుట్టిన మానవజాతి, వారితోనే అభివృద్ధి చెందింది. హజ్రత్ ఆదమ్ అలైహిస్సలామ్ గారు చనిపోయిన తరువాత, హజ్రత్ షీస్ అలైహిస్సలామ్ గారే (ధైవదూత హజ్రత్ జిబ్రాయిల్ అలైహిస్సలామ్ గారిచే చెప్పించిన విధంగా) జనాజా నమాజు చదివించారు.

తరువాత వారు హజూరా అనే పేరు గల ఆమెను నికాహ్ చేసుకున్నారు. వారిరువురికి ఒక అబ్బాయి మరియు ఒక అమ్మాయి పుట్టారు.

హజ్రత్ షీస్ అలైహిస్సలామ్ గారు తన జీవితాన్ని మక్కాలో గడిపారు మరియు ప్రతీ సంవత్సరం హజ్ మరియు ఉమ్రా ఆచరించేవారు. వారికి పగలు మరియు రాత్రిళ్ళలో చేయడానికి వివిధ రకములైన ప్రార్థనలు నేర్పబడ్డాయి. మరియు ఒక పెద్ద తుఫాను రాబోవడాన్ని మరియు అది ఏడు సంవత్సరాల వరకు ఉండడాన్ని వారికి ముందే తెలియజేయడం జరిగింది.

హజ్రత్ షీస్ అలైహిస్సలామ్ గారు తొమ్మిది వందల యాభై సంవత్సరాల వయస్సు లభించింది. వారు మరణించే సమయం ఆసన్నమైనపుడు, తన కుమారుడైన ఆనూష్ నకు అల్లాహ్ యొక్క ఆజ్ఞలను అనుసరించి జీవితం గడపమని చెప్పారు. చనిపోయిన తరువాత తన తల్లిదండ్రుల పక్కన జబలె అబీ కుబైస్ యొక్క గుహలో పాతి పెట్టడం జరిగింది.

ఇస్లామీ చరిత్ర–6

హజ్రత్ ఇద్రీస్ అలైహిస్సలామ్

హజ్రత్ ఇద్రీస్ అలైహిస్సలామ్ గారు చాలా ప్రఖ్యాతి గాంచిన ప్రవక్తలలో ఒకరు. వారు హజ్రత్ ఆదమ్ అలైహిస్సలామ్ గారు మరణించిన నూరు సంవత్సరాలకు మరియు హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ గారు జన్మించిన వెయ్యి సంవత్సరాల కంటే ముందు, బాబిల్ అనే పట్టణంలో జన్మించారు.

వీరు హజ్రత్ షీస్ అలైహిస్సలామ్ గారి వద్ద విద్యను మరియు జ్ఞానాన్ని నేర్చుకున్నారు. నక్షత్రాల జ్ఞానం, లెక్కలు, కుట్టడం, తూనికల జ్ఞానం, ఆయుధాల జ్ఞానం, రాయడం మొదలైన వాటి సృష్టికర్త మరియు ఆద్యుడు హజ్రత్ ఇద్రీస్ అలైహిస్సలామ్ గారే. వారి కాలంలో చాలా భాషలు మాట్లాడేవారు. అల్లాహ్ హజ్రత్ ఇద్రీస్ అలైహిస్సలామ్ గారికి ఈ బాషలన్నిటి జ్ఞానాన్ని ప్రసాదించారు.

ఖుర్ఆన్‌లో వారి గురించి, 'వీరు సత్యమే మాట్లాడేవారిని మరియు చాలా ఓపిక గల వారు' అని పేర్కొనబడినది. వీరికి అల్లాహ్ యొక్క సాన్నిహిత్యంలో గొప్ప హోదా లభించి ఉన్నది. చరిత్రకారుల హజ్రత్ ఇద్రీస్ అలైహిస్సలామ్ గారి లక్షణాల గురించి ఈ విధంగా పేర్కొని ఉన్నారు: వారు చాలా మృదువుగా మాట్లాడేవారని, చాలా మౌనంగా ఉండేవారని, నడిచే సమయంలో వారి యొక్క చూపు క్రిందకు ఒరిగి ఉండేదని మరియు మాట్లాడే సమయంలో షహాదత్ వేలుని చూపుతూ మాట్లాడేవారని ఇంకా తమ జీవిత కాలాన్ని ఇతరుల వరకు మంచిని ప్రవచించడంతోనే గడిపారు. (దావత్ వ తబ్లీగ్)

(తరువాయి భాగం నవంబరు సంచికలో)

గునాహ్-1

ఇస్లాం ప్రకారం నిషేధించబడిన పెద్ద పెద్ద తప్పులు

ఇమామ్ షమ్సుద్దీన్ ముహమ్మద్ అజ్ జహబీ (రహ్)

అల్లాహ్‌కు సమానంగా వేరొకరిని భాగస్వామిని చేయడం

అల్లాహ్‌కు సమానంగా వేరొకరిని భాగస్వామిని చేయడం అతి పెద్ద నేరము. ఇందులో రెండు రకాలు ఉన్నాయి. 1) అల్లాహ్‌తో సమానంగా వేరొకరిని భావించడం, అది ఏ వస్తువైనా లేదా ఏదైనా జంతువైనా లేక ఏ మనిషైనా లేక ఏ దైవదూతనైనా లేక ఏ వలీ అయినా (పుణ్యాత్ములైనా) లేక ఏ ప్రవక్తనైనా చివరకు ప్రవక్తల నాయకుడైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారినైనా సరే, అల్లాహ్ యొక్క ఆరాధనలలో గానీ వారి వ్యక్తిత్వంలో గానీ లేక వారి లక్షణాలలో గానీ వేరొకరిని సరి సమానంగా భావించడం హరామ్ అంటే నిషేదించబడినది. దీనినే షిర్క్ ఎ అక్బర్ అని అంటారు. దీని గురించి అల్లాహ్ తన పవిత్రమైన గ్రంధంలో ఇలా వివరించారు,

ఇన్నల్లాహ లా యగ్‌ఫిరు అయ్ం యుష్‌రిక బిహీ వ యగ్‌ఫిరు మా దూన జాలిక లిమయ ం యషాత్. వ మయ్ం యుష్‌రిక్ బిల్లాహి ఫకొదిఫ్‌తరా ఇస్‌మన్ అజీమా.

(సూరహ్ నిసా: 48)

అనువాదం: కచ్చితంగా! అల్లాహ్, షిర్క్ (చేసే వాళ్ళని) క్షమించరు మరియు దీని తప్ప దేనినై క్షమిస్తారు. మరియు ఎవరైతే అల్లాహ్‌తో షిర్క్ (వేరొకరిని భాగస్వామిని) చేస్తారో, వారు చాలా పెద్ద నేరం చేసినట్టే.

ఇన్నష్ షిర్‌క ల జుల్మన్ అజీమ్. (సూరహ్ లుక్మాన్: 13)

అనువాదం: కచ్చితంగా! షిర్క్ అతి క్రూరమైన నేరము.

ఇన్నహూ మయ్ం యుష్‌రిక్ బిల్లాహి ఫకొద్ హర్రమల్లాహు అలైహిల్ జన్నత వ మత్‌వాహున్ నార్. వ మా లిజ్జాలిమీన మిన్ అన్‌సార్. (సూరహ్ మాయిదహ్: 72)

అనువాదం: ఎవరైతే అల్లాహ్‌తో షిర్క్ చేసారో, అలాహ్ వారి కొరకు స్వర్గాన్ని నిషేదించారు మరియు వారందరి నివాసము నరకమే.

పైన పేర్కొన్న ఆయత్‌లే కాక చాలా చోట్ల ఈ నేరాన్ని ఖండించి ఉన్నారు మరియు ఈ అతి పెద్ద తప్పును క్షమించరాని నేరంగా పేర్కొన్నారు. ఎవరైతే అల్లాహ్‌తో షిర్క్ చేసి ఉన్నారో మరియు అలా చేస్తూ చేస్తూనే చనిపోయారో, వారు ఎన్నటికీ నరకవాసులే. నరకంలోనే ఉంచబడతారు. ఒక

విశ్వాసుడు, విశ్వాసిగానే ఈ లోకం నుండి వెళ్ళిపోతే, తాను చేసిన తప్పుల మూలంగా కొన్నేళ్ళు నరకంలో ఉంచబడ్డా, చివరకు ఎలాగైనా స్వర్గానికి పంపబడతాడు.

ఒక హదీసులో ఇలా నివేదించబడి ఉన్నది: ఒక రోజు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తన అనుచరులను మూడు సార్లు ఇలా అడిగారు, 'నేను మీకు అతి పెద్ద నేరం ఏది అనేది చెప్పనా?'. దానికి వారి అనుచరులు, 'తప్పకుండా, ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా' అని జవాబిచ్చారు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు, 'అల్లాహ్‌తో సమానంగా మరొకరిని భాగస్వామిని చేయడం, తల్లిదండ్రులను అతిక్రమించడం' అని సెలవిచ్చారు.

ఈ హదీసును నివేదించిన వారు ఇలా చెప్పారు, 'ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఈ విషయం చెప్పేటప్పుడు ఆనుకుని కూర్చున్నారు. వారు ఒక్కసారిగా నేరుగా కూర్చుని ఇలా సెలవిచ్చారు, 'వినండి! తప్పుడు మాటలు చెప్పడం, అబద్దపు సాక్ష్యం ఇవ్వడం' (అంటే ఇవి కూడా పెద్ద నేరాలే), మరియు తరువాత వాటి ప్రాముఖ్యతను తెలియజేయడానికి వాటిని పదే పదే ఉచ్చరించసాగారు'.

ఇంకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఏమని సెలవిచ్చారంటే,

'మిమ్మల్ని నాశనం చేసే ఏడు నుంచి మిమ్మల్ని కాపాడుకోండి. అల్లాహ్‌తో మరొకరిని భాగస్వామిని చేయడం, ఒక విశ్వాసిని చంపడం, అనాథుల ఆస్తిని కాజేయడం, వడ్డీ తినడం, యుద్ధ భూమి నుండి పారిపోవడం, పవిత్రులైన మహిళలపై నిందలు మోపడం మరియు క్షుద్ర పూజలు చేయడం.'

షిర్క్ చేయడంలో రెండో రకమేమిటంటే, మనము చేసే మంచి పనులలో రియా చేయడం. (అంటే అల్లాహ్ యొక్క సాన్నిహిత్యం పొందడానికి కాక ఇతరులుకు తెలుసేలా మంచి పనులు చేయడం.)

ఫ మన్ కాన యర్‌జూ లికా అ రొబ్బిహీ ఫల్ యత్‌మల్ అమలన్ సాలిహవ్ వలా యుష్‌రిక్ బి ఇబాదతి రొబ్బిహీ అహదా. అల్ కహఫ్: 110

అనువాదం: ఎవరైతే తన ప్రభువును కలవాలన్న కోరిక కలిగి ఉన్నారో, వారు మంచి పనులు చేయాలి మరియు అలాగే తన ప్రభువు యొక్క ఆరాధనలలో వేరెవరిని భాగస్వాములుగా చేయకూడదు మరియు ఇతరులకు చూపడానికి (వాటిని) చేయకూడదు.

ఒక హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా సెలవిచ్చారు, షిర్క్ ఎ అస్‌గర్ (చిన్న షిర్క్‌తో) నుండి కాపాడుకో'.

దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి అనుచరులు, 'షిర్క్ ఎ అస్‌గర్ అంటే ఏమిటి?' అని ప్రశ్నించారు.

ఆ ప్రశ్నకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు, 'రియా' అని సెలవిచ్చారు.

ఎప్పుడైతే అల్లాహ్ తన దాసులకు ప్రతిఫలాలను ప్రసాదిస్తాడో (ప్రళయ దినాన), అప్పుడు (రియా చేసేవాళ్ళతో) ఇలా సెలవిస్తారు, 'వారి వద్దకు వెళ్ళు (వెళ్ళి ప్రతిఫలాలను తీసుకో), ఎవరికి చూపడానికి నీవు మంచి పనులను చేసావో, అక్కడ నీకు ప్రతిఫలం దొరకవచ్చు'

మరొక హదీసులో 'చాలా మంది ఉపవాసుల పరిస్థితి ఏమిటంటే వారందరూ ఉపవాస స్థితిలో లేరు, ఒట్టి ఆకలితో ఉన్నారు. మరియు చాలా మంది రాత్రిళ్ళు జాగారం చేసి ప్రార్థనలు చేసేవారి పరిస్థితి ఏమిటంటే వారు రాత్రిళ్ళు మెలుకువగా ఉన్నారే కానీ ఇంతకంటే ఎక్కువేమీ కాదు', అని సెలవివ్వడం జరిగింది.

